ప్రజాశక్తి
శనివారం 3 ఆగస్టు 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

అక్రమ మ్యుటేషన్ చేశారని.. సిఎస్‌పురం తహశీల్దార్ సస్పెన్షన్

ముసునూరు విఆర్ఒ కూడా..

ప్రజాశక్తి-సిఎస్.పురం

నాగుల్‌మీరా (ఫైల్) శ్రీనివాసులు (ఫైల్)

మండలంలోని రెడ్డిగారి కొత్తపల్లి గ్రామానికి చెందిన చావా చంద్రశేఖం కు చెందిన భూమిని ఇతరుల పేరు మీద అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా మ్యుటేషన్ చేసినట్లు విచారణలో తేలడంతో సిఎస్. పురం తహశీల్దార్ షేక్.నాగుల్ మీరా, ముసునూరు విఆర్ఒ దాసరి శ్రీనివాసులును కలెక్టర్ సస్పెండ్ చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని రెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన చావా చంద్రశేఖర్ అనే రైతు సిఎస్.పురం మండలం ముసునూరు గ్రామంలోని సర్వే నెంబర్ 219లోని తమ భూములను తహశీల్దార్ మరియు ఆయన సిబ్బంది ఇతరుల పేరు మీద అక్రమంగా మ్యుటేషన్ చేశారని, జూలై రెండో తేదీన సిఎస్.పురం పర్యటనకు వచ్చిన జాయింట్ కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. అర్జీని పరిశీలించిన తదనంతరం జాయింట్ కలెక్టర్ వివరణాత్మక నివేదిక సమర్పిం చాలని కనిగిరి ఆర్‌డిఒకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విచారణలో సిఎస్.పురం మండలం, ముసునూరు రెవెన్యూ గ్రామంలోని సర్వేనెంబర్ 219లో ఉన్న య.1.48 సెంట్ల మేరకు భూమిని ఖాతా నెంబర్ 233 నుండి తొలగించి నిబంధనలకు విరుద్ధంగా కాకు నాగేశ్వరరావు అను వారికి ఖాతా నెంబర్ 236 మరియు 90024కు అక్రమంగా మ్యుటేషన్ చేసినట్లు, ముసునూరు గ్రామ విఆర్ఓ డి.శ్రీనివాసులు పాత్ర కూడా ఉన్నట్లు ఆర్‌డిఒ విచారణలో తేలింది. దీంతో కలెక్టర్ వీరిద్దరినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు.

యంత్రాంగంపై తర్జనభర్జన

- ఏకాభిప్రాయం లేకనా?
  నమ్మకస్తులు దొరక్కనా?
- ఇంకా కొలిక్కిరాని జిల్లా
  అధికారుల నియామకం
- బదిలీ కానందున పాలనలో
  కొనసాగుతున్న నిర్లిప్తత

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల ఫలితాలు విడుదలై రెండు నెలలు కావస్తోంది. మంత్రులు ప్రమాణస్వీకారం చేసి నెలన్నర దాటింది. అయితే ఇప్పటికీ జిల్లా యంత్రాంగంపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. కలెక్టర్, ఎస్పీల బదిలీలు మాత్రమే జరిగాయి. మిగతా శాఖల జిల్లా అధికారుల నియామకంపై పాలకపక్ష ప్రజాప్రతినిధులు ఇంకా తుది నిర్ణయానికి రాలేకపోతున్నారు. మరోవైపు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కూడా పది రోజులుగా జిల్లాలో లేనందున కూడా జాప్యంగా భావిస్తున్నారు. ఫలితంగా ఏ నిర్ణయం తీసుకోవాలన్నా సందిగ్ధంగానే ఉంది. అధికారులు అందరూ బదిలీల కోసం ఎదురుచూస్తున్నారు.

ఎటూ వెళ్లిపోతున్నామనే భావనతో పాలనపై పెద్దగా దృష్టి సారించలేదు. కాల క్షేపం చేస్తున్నట్లు కనిపిస్తోంది. నిర్ణయాలు ఏమీ తీసు కునే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో పాలనలోనూ నిర్లిప్తత కొనసాగుతోంది. పాలన వేగం పుంజుకున్నట్లు ప్రచారం వినిపించడం లేదు. ఇదే విషయాన్ని మంత్రులు, ఎమ్మెల్యేల వద్ద ప్రస్తావిస్తే రెండు నెలలు కూడా గడవలేదు కదా? అప్పుడే తొందరపడితే ఎలా.? అంటున్నారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా అధికారులు నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారనే చర్చ సాగుతోంది. ప్రస్తుతం సాధారణ పాలన మాత్రమే నడుస్తోంది. కలెక్టర్ అన్సారియా సమీక్షలు నిర్వహిస్తున్నారు. వాటిపైనా ప్రస్తుతం ఉన్న అధికారులు అంత సీరియస్‌గా కనిపించడం లేదు. సోమవారం నాడు జరిగే ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం కూడా మొక్కుబడిగానే నడుస్తోంది. శాఖల పరంగా కీలకమైన నిర్ణయాలు మాత్రం తీసుకోవడం లేదు. జిల్లా అధికారుల విషయంలో పాలకపక్ష ప్రజాప్రతినిధులు ఏకాభిప్రాయానికి రాలేకనా? లేక నమ్మకస్తులైన అధికారులు ఇంకా దొరకనందునా? జాప్యానికి ఏది కారణం? అనే చర్చ సాగుతోంది. ప్రస్తుతం కొన్ని కీలక శాఖలకు పలువురు అధికారులు ప్రయత్నాల్లో ఉన్నారు. జిల్లాపరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్‌డిఏ పీడీ, డ్వామా పీడీ, ట్రాన్స్‌కో ఎస్ఈ, డిఆర్ఓ, ఆర్డీఓలు, డిఎస్పీలు తదితర పోస్టులకు కొందరు అధికారుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే వారిపైనా ఏకాభిప్రాయం కనిపించడచం లేదని తెలుస్తోంది. ఆర్డర్ వచ్చే దాకా ఎవరనేదీ స్పష్టత లేదు. దాదాపుగా అన్ని శాఖలకు మార్పులు తప్పవంటున్నారు. వారిపైనే తుది నిర్ణయం జరగలేదు. గత ప్రభుత్వంలో తెరచాటున ప్రాధాన్యత ల్లేని పోస్టుల్లో ఉన్నవారంతా ఇప్పుడు తెరపైకి వచ్చారు. కార్యాలయాల్లో పనులు కూడా వదిలేసి మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారు. వారి సిఫార్సు లేఖలు తీసుకొని సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు పంపుతున్నారు. అయితే రాష్ట్ర కేంద్రంలో ఎటూ తేల్చ లేదు. బదిలీల కోసం నిరీక్షణ ▶ 2లో

అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి గొట్టిపాటి

ప్రతి అర్జీకి న్యాయం చేస్తాం..: గొట్టిపాటి 8లో

జిల్లాలో 40 మంది తహశీల్దార్లు బదిలీ

▶ 8లో

మమ్మల్ని వార్డెన్ కొడుతున్నారు..

- కడుపునొప్పి అన్నా
  పట్టించుకోవటం లేదు..
- రోడ్లపై తిరుగుతున్న
  విద్యార్థినులను
  పోలీస్‌స్టేషన్లో
  అప్పగించిన విలేకరి
- కలెక్టర్ ఆదేశాలతో
  ఆర్డీవో విచారణ

విద్యార్థులను విచారిస్తున్న ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి-చీరాల

కడుపులో నొప్పిగా ఉందంటూ ఓ విద్యార్థిని, ఆరోగ్యం బాగలేదంటూ మరో విద్యార్థిని.. సమస్యలను హాస్టల్ వార్డెన్‌కు చెప్పినా.. ఆమె పట్టించుకోలేదు. పైగా ఇష్టారీతిన కొడుతోందంటూ ముగ్గురు విద్యార్థినులు రోడ్లపై తిరుగుతున్నారు. విద్యార్థినులను గమనించిన ఓ డాక్యుమెంట్ రైటర్ తనకి పరిచయం ఉన్న విలేకరికి సమాచారం అందించారు. సదరు విలేకరి విద్యార్థినుల సమస్యను తెలుసుకొని పోలీసులకు వారిని అప్పగించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంకటమురళి ఆర్డీవోను విచారణకు ఆదేశించారు.

పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతిగహంలో ఉంటూ కస్తూరిబా గర్ల్స్ హైస్కూల్లో 6, 7 తరగతిలో చదువుతున్న హర్షిణీ దేవి, అనీల, వి.రాణి అనే విద్యార్థినులు శుక్రవారం స్కూల్‌కి వెళ్లకుండా మార్కెట్ రోడ్డులో తిరుగుతూ ఆ ప్రాంతవాసులకు కనిపించారు. విషయం ఏంటని ఓ డాక్యుమెంట్ రైటర్ వారిని చేరదీసి సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేశారు. హాస్టల్ వార్డెన్‌తో సమస్య ఉందని విద్యార్థినిలు తెలపడంతో సదరు రైటర్ తనకు తెలిసిన విలేకరులకు ▶ 2లో

శ్రద్ధాంజలి

కీర్తిశేషులు.
భీమనాదం అంజిరెడ్డి
మరణం : 20-07-2024.
కొండమూరు, జె పంగులూరు,
బాపట్ల జిల్లా

మా హృదయ పలకాలపై చెక్కిన ,
"సజీవ శిల్పం" మీ రూపం.
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం...
నడిచిన ప్రతి దారి సదాశయం....
చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం...
మీరే మాకు మార్గదర్శకం
ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగు నిచ్చి...
మీరు భౌతికంగా మా మధ్య లేకపోయినా.
మా అందరి హృదయాలలో ఎల్లప్పుడూ
మెదులుతూ ఉంటారు. శోకతప్త హృదయాలతో
మీకు ఇవే మా హృదయపూర్వక ఘన నివాళులు..
మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : భీమనాదం సీతాదేవి.
కొడుకు : భీమనాదం సుబ్బారెడ్డి
కోడలు : భీమనాదం సుజాత
మనుమరాళ్ళు : భీమనాదం జ్ఞాపిక రెడ్డి,
భీమనాదం ఝాన్సీ రెడ్డి

కూతురు - అల్లుడు : పెద్దిరెడ్డి పద్మావతి - శ్రీనివాసరెడ్డి
మనుమడు : పెద్దిరెడ్డి సంజయ్ రెడ్డి
మనుమరాలు : పెద్దిరెడ్డి సాయి శ్వేతా రెడ్డి

పెద్దకర్మ : 03-08-2024 శనివారం. కొండమూరు గ్రామం .జె.పంగులూరు మండలం.
మా స్వగృహం నందు జరుగును అని తెలియ పరచడమైనది.

యంత్రాంగంపై తర్జన భర్జన

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతోంది. అవిగోఇవిగో అంటున్నారు. నిర్ణయాలైతే జరగడం లేదనే చర్చ కూడా ఉంది. అనివార్యంగా జిల్లా కేంద్రంలో పాలనలో నిర్లిప్తత కొనసాగుతోంది. రేపోమాపో వెళ్లే తరుణంలో చాలాశాఖల్లో అధికారులు ఉత్సాహంగా పనిచేయడం లేదు. దాని ప్రభావం ప్రజా సమస్యలపై పడుతోంది. మరో వైపు ప్రజల ఆకాంక్షలు భారీగా ఉన్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు. యంత్రాంగంలో మార్పులు జరిగితే కొన్ని కీలక పరిణామాలు కూడా చోటుచేసుకుంటాయి. రేషన్ దుకాణాల మార్పులు, నామినేటెడ్ పోస్టుల భర్తీలు వంటివీ పెండింగ్‌లో పడ్డాయి. అధికారం మారగానే జరిగే మార్పులకు కూడా తెరపడింది. క్షేత్రస్థాయిలో భారీ మార్పులు చేయాలనుకుంటున్న పాలకపక్ష నేతలకూ ఇబ్బందిగానే మారాయి. మంత్రులు, ఎమ్మెల్యేల వద్దకు జనం వెళ్లి ఏ అర్జీ ఇచ్చినా ఇంకా సమయం ఉందంటూ సున్నితంగా చెప్పి పంపుతున్నారు. అధికారుల బదిలీలు జరిగాక నిర్ణయం తీసుకుందామని చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోనే కాకుండా మండలాల్లోనూ ఇదే పరిస్థితి. ఎంపిడిఒలు, ఎస్ఐల బదిలీలు జరగాల్సి ఉంది. మండలాల్లో ఎవరిని పెట్టుకోవాలనే దానిపై ఎమ్మెల్యేలు దృష్టి సారించారు. వారిపైనా తర్జనభర్జన పడుతున్నారు. గతంలో వైసిపికి అంటకాగిన అధికారులను గుర్తించి వారిని పక్కనబెడుతున్నారు. నియోజకవర్గంలో పనిచేసిన వారిని కూడా దూరంగా వేయాలనే ఆలోచన కొందరు చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిపైనా అభ్యంతరాలు వస్తున్నాయి. వారికి పోస్టింగులు ఎలా ఇస్తారంటూ ఎమ్మెల్యేలపై మండల నాయకులు ఒత్తిళ్లు చేస్తున్నారు. అన్ని కోణాల్లో వడపోతలు నడుస్తున్నాయి. ఇక నిబంధనలు ఎలా ఉంటాయనే దానిపైనా స్పష్టత లేదు. ఏదేమైనా బదిలీల ప్రక్రియ పూర్తయితేనే పాలనలో వేగం పెరుగుతుందనే చర్చ సాగుతోంది.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం లక్కవరం శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులో తీసుకున్నట్లు తాళ్లూరు ఎస్ఐ విజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.74,640 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-కనిగిరి

ప్రతీ వ్యక్తి తనపుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలో అతడు తన పుట్టిన రోజు సందర్భంగా తాను చదువుకున్న పూర్వ పాఠశాల అయిన సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, స్నేహితులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సిస్టర్ పౌలిన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజున కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. మా పాఠశాల పూర్వ విద్యార్థి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉన్నదని ఆమె అన్నారు.గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ కు పలువురు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మణికంఠ, ప్రిన్స్ లూకా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్

మమ్మల్ని వార్డెన్ కొడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేశారు. ఓ విలేకరి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. తనకు కడుపులో నొప్పిగా ఉంటుందని రెండు రోజుల నుంచి వార్డెన్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని అనీల అనే విద్యార్థిని చెప్పారు. తాను స్కూల్‌కి వెళ్లలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా పంపించిందన్నారు. హర్షిణి దేవి అనే విద్యార్థిని తమ అక్కకు విరోచనాలు అవుతున్నాయని చెప్పినా వినిపించుకోకుండా వార్డెన్ కొట్టిందని తెలిపింది. దీంతో విలేకరి జరిగిన విషయాన్ని స్థానిక ఒకటో పట్టణ పోలీసులకు తెలియజేసి.. విద్యార్థినులను వారికి అప్పగించారు. ఈ విషయంపై వార్డెన్ వివరణ కోరేందుకు విలేకరి ప్రయత్నించగా వార్డెన్ తన కుమారుడిని పిలిపించడంతో అతను విలేకరిపై విరుచుకుపడ్డాడు. ఈ విషయాన్ని విలేకరి పోలీసుల దృష్టికి తీసుకెళ్లాడు. విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంకటమురళి హాస్టల్‌లో వచ్చిన సమస్యపై ఆరా తీశారు.

హాస్టల్లో ఆర్డీవో విచారణ

స్థానిక సాయి ప్యాలెస్ రోడ్డులోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతిగహం విద్యార్థినుల సమస్యలపై ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, తహశీల్దార్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు హాస్టల్‌లో నూతనంగా చేరారన్నారు. ఉదయం హాస్టల్ సిబ్బంది విద్యార్థులను దిగబెట్టి వచ్చారని, కడుపులో నొప్పిగా ఉన్న విద్యార్థిని స్కూల్ నుండి టాబ్లెట్ కోసం బయటికి వస్తూ మరో ఇద్దరు విద్యార్థులను తీసుకొచ్చిందన్నారు. తోటి విద్యార్థులను సమస్యలపై ఆరాతీస్తే ఎలాంటి సమస్యలు లేవని తెలిపారన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. స్కూల్ మధ్య నుండి పిల్లలు బయటికి వస్తుంటే స్కూల్ సిబ్బంది ఏం చేస్తున్నారని స్కూలు వారిని వివరణ అడిగినట్లు తెలిపారు.

పాస్ పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా కనిగిరి మండలం గురువాజిపేట గ్రామానికి చెందిన పూనాటి నరేంద్రబాబు తండ్రి పూనాటి నాగేశ్వరరావుకి చెందిన T9004449 నెంబర్ కలిగిన ఒరిజినల్ పాస్ పోర్ట్ గురువాజిపేట గ్రామం నుంచి కనిగిరి కి ఆటోలో వెళుతుండగా పోయినది. ఎవరికైనను దొరికినచో క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
పూనాటి నరేంద్రబాబు
తండ్రి పూనాటి నాగేశ్వరరావు
4-15-1, గురువాజిపేట గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.
ఫోన్ నెంబర్ : 8639251645

మహారాజశ్రీ
ఆరవ అదనపు జిల్లా జడ్జి: మార్కాపురం
ఎం.వి.ఓ.పి. 4/2022

మేకల క్రిష్ణవేణి మరియు నలుగురు ఇతరులు ... పిటీషనర్లు

వర్సెస్

ఎ.వి.నారాయణరెడ్డి మరియు ఇద్దరు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు,
ఆర్-1
ఎ.వి.నారాయణరెడ్డి, తండ్రి: నరసారెడ్డి,
హిందూ, వయసు: 40 సం॥,
నివాసం: డోర్ నెం: 26-346, వెంకటలక్ష్మమ్మ వీధి,
మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఎం.వి.ఓ.పి. 4/2022 నందు 1వ ప్రతివాది అయినటువంటి ఎ.వి.నారాయణరెడ్డిపై, పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయినను 1వ ప్రతివాది కోర్టుకు హాజరు పడియుండలేదు. దరిమిలా పై కేసును 28-08-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 28-08-2024

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

ఒంగోలు ఫ్యామిలీ జిల్లా జడ్జి వారి కోర్టులో
F.C .M.C 10/2024

పోతక మూరి వెంకటరత్నం ... పిటిషనరు

వర్సెస్

పోతకమూరి ముత్తయ్య ... రెస్పాండెంట్

To
పోతకమూరి ముత్తయ్య,
తండ్రి కోటయ్య, డోర్ నెంబర్ 56-1-20,ఫస్ట్ లైన్,
పోతురాజుపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటిషనరు పై తెలిపిన నెంబర్ కేసును నీపై రూ 50,000/భరణం మరియు రూ5000/ రెసిడెన్షియల్ అకామిడేషన్ నిమిత్తం కోరుచూ దాఖలు చేసుకోనియున్నది. సదరు కేసు పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది : 29-08-2024 కి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది కావున మీరు పై తెలిపిన తేదిన ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట హాజరు పడి మీ ఆక్షేపణలు మనవి చేసుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు పై కేసును తీర్మానించెదరు అని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 02-08-2024 ఇట్లు

గొర్రె ముచ్చు నరసింహారావు
పిటిషనర్ తరపున అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO : 1046/2021
in
O.S.NO : 622/2021

గురక పెద్ద వెంకటరెడ్డి అలియాస్ వెంకటరెడ్డి ..పిటిషనర్/వాది

వర్సస్

పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి ..రెస్పాండెంట్ / ప్రతివాది

టు,
రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి తండ్రి రంగారెడ్డి,
నివాసం : పాపినేనిపల్లి గ్రామం,
అర్ధవీడు మండలం,ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్/వాది హాలు జప్తి కోరుతూ నీపై పైకోర్టులో హాలు జప్తి పిటిషన్ ను దాఖలు చేసి యున్నాడు. సదర్ పిటిషన్ లో నీవు పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 08-08-2024వ తేదీ యున్నది నీవు వాయిదా రోజు ఉదయం 10:30 నిమిషాలకి నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-08-2022 ఇట్లు

శ్రీ భూతపాటి ఐజక్,
పిటిషనర్/ వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO : 622/2021

గురక పెద్ద వెంకటరెడ్డి అలియాస్ వెంకటరెడ్డి ..వాది

వర్సస్

పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి ..ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి తండ్రి రంగారెడ్డి,
నివాసం: పాపినేనిపల్లి గ్రామం,
అర్ధవీడు మండలం,ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి నీపై పై కోర్టులో వాయిదా దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 08-08-2024 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గానీ, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-08-2023 ఇట్లు

శ్రీ భూతపాటి ఐజక్,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్

మహారాజశ్రీ
ఆరవ అదనపు జిల్లా జడ్జి: మార్కాపురం
ఎం.వి.ఓ.పి. 4/2022

మేకల క్రిష్ణవేణి మరియు నలుగురు ఇతరులు ... పిటీషనర్లు

వర్సెస్

ఎ.వి.నారాయణరెడ్డి మరియు ఇద్దరు ఇతరులు ... రెస్పాండెంట్లు

టు,
ఆర్-1) ఎ.వి.నారాయణరెడ్డి, తండ్రి: నరసారెడ్డి,
హిందూ, వయసు: 40 సం॥,
నివాసం: డోర్ నెం: 26-346, వెంకటలక్ష్మమ్మ వీధి,
మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఎం.వి.ఓ.పి. 4/2022 నందు 1వ ప్రతివాది అయినటు వంటి ఎ.వి. నారాయణరెడ్డిపై, పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయినను 1వ ప్రతివాది కోర్టుకు హాజరు పడియుండలేదు. దరిమిలా పై కేసును 28-08-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : 28-08-2024

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 101/2024

అంబడిపూడి పిచ్చమ్మ మరియు ఇతరులు... వాదులు

వర్సెస్

నూతక్కి లక్ష్మీదేవి మరియు ఇతరులు.... ప్రతివాదులు

ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం గోగులదిన్నె గ్రామ నివాసులైన అంబడిపూడి పిచ్చమ్మ మరియు అంబడిపూడి శాంతకుమారిలు ఏకస్తులై మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీపై అనగా (1) నూతక్కి లక్ష్మీదేవి, 2) నూతక్కి వెంకట సుబ్బయ్య, 3) తహశీల్దారు, మార్కాపురం.) పై ఓ.ఎస్. నెం: 101/2024 తో మీపై దావా దాఖలు చేసి ఎన్నిసార్లు మీకు నోటీసులు జారీ చేసినను మీకు అనగా నూతక్కి లక్ష్మీదేవి మరియు నూతక్కి వెంకట సుబ్బయ్యలు నోటీసులు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున గౌరవ కోర్టు వారి తరపున ఈ నోటీసు ఇవ్వడమైనది మరియు ఈ యొక్క పేపరు ద్వారా ప్రకటన ఇవ్వడమైనది. మీరు ఇరువురూ ఈ నెల అనగా 13-08-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ వాయిదాకు హాజరు కావలయును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షముగా పై నెంబరు కేసు తీర్మానించబడునని ఇందు మూలముగా బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
నూతలపాటి దేవరాజ్
అడ్వకేట్, మార్కాపురం

మహారాజశ్రీ
ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి: మార్కాపురం
ఓ.ఎస్. 374/2019

వెన్నా వెంకటక్రిష్ణారెడ్డి ..... వాది

వర్సెస్

ఉడుముల శ్రీలక్ష్మమ్మ మరియు ఇద్దరు ఇతరులు ....ప్రతివాదులు

టు,
డి-2) ఉడుముల కొండ రామిరెడ్డి, తండ్రి:
వెంకటేశ్వరరెడ్డి (అలియాస్ వెంకటేశ్వర్లు), హిందూ,
34 సం॥, ఎంప్లాయి, నివాసం: దొడ్డిచింతల
గ్రామం, హనుమంతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా.
డి-3) ఉడుముల మోహన్‌రెడ్డి, తండ్రి:
వెంకటేశ్వరరెడ్డి (అలియాస్ వెంకటేశ్వర్లు), హిందూ,
32 సం॥, నివాసం: దొడ్డిచింతల గ్రామం,
హనుమంతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఓ.ఎస్. 374/2019 నందు 2 మరియు 3వ ప్రతివాదులు 1) ఉడుముల కొండ రామిరెడ్డి, 2) ఉడుముల మోహన్‌రెడ్డిపై, పై కోర్టు నందు దావా దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయినను 2 మరియు 3వ ప్రతివాదులు కోర్టుకు హాజరు పడియుండలేదు. దరిమిలా పై కేసును 27-08-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 27-08-2024

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

MARKAPUR MUNICIPALITY

e-procurement tender notice
Roc.No. 76-2022-E1, Dt: 02-08-2024
NIT.No.3/2024-25 to 6/2024-25 (Four Works Only)
BPS (2019) & LRS (2020) Grant- 20.00Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurement.govt.in officer inviting bids Commissioner, Markapur Municipality, Markapur, Andhra Pradesh.
Ph: 9704111535.

Sd/XXXXXXX
COMMISSIONER
MARKAPUR MUNICIPALITY

ఏం కొనాలి.. ఏం తినాలి..?

- చుక్కల్లో కూరగాయల ధరలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు కూరగాయలు అందకుండా పోతున్నాయి. దుకాణానికి వంద నోటు తీసుకెళ్తితే రెండు రోజులకు సరిపడే కూరగాయలు కూడా రావడం లేదు. ఈ పాటికే బియ్యం, పప్పు ధాన్యాల ధరలు భగ్గు మంటున్నాయి. ఈ నేథ్యంలోనే కూరగాయల ధరలు కూడా చుక్కలు చూపుతున్నాయి. ఇలాగైతే ఏం కొనగలం..ఏం తినగలమని పేదలు ఆందోళన చెందుతున్నారు.

రోజు రోజుకు కొండెక్కుత్తున్న కూరగాయల ధరలు కంట కన్నీరు తెప్పిస్తున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సతమతమవుతున్న సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూరగాయలు ధరలు చూసి బెంబేలెత్తుతున్నారు. రోజంతా కష్టపడి పని చేసినా పూటగడవని పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకుని ఇక్కడ విక్రయిస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంలోనే

కూరగాయలు కొనాలంటే భయమేస్తోంది

నల్లబోతుల సొడమ్మ, యర్రగొండపాలెం

మా కుటుంబంలో నలుగురం ఉన్నాం. వారపు సంతలో రూ. 200 కూరగాయలు కొంటే కనీసం వారం రోజులు కూడా రావడం లేదు. ఇలా మా లాంటి రోజువారీ కూలీలు కూరగాయాలు కొనాలంటేనే భయమేస్తోంది.

కొనలేని పరిస్థితి

పాలువాయి యశోధ, గృహిణి

కూరగాయలు ధరలు చూస్తే కొనలేని పరిస్థితి ఉంది. నెల రోజులుగా కూరగాయలు ధరలు అమాంతం పెరగడంతో ఇష్టమైన కూరగాయలు ఒకటి, రెండు మాత్రమే తీసుకెళ్తున్నాం. ధరలు పెరగడంతో పావుకిలో కూడా కొనలేని పరిస్థితి నెలకొంది.

ఇలాగైతే కష్టమే

సరస్వతి, గృహిణి, యర్రగొండపాలెం

నిత్యావసర వస్తువులతో పాటు ఆకుకూరలు, కూరగాయలు ధరల బాగా పెరిగాయి. మాంసం ధరలకు కూడా రెక్కలు వచ్చాయి. ఇలాగైతే సామాన్య, మధ్య తరగతి ప్రజలు బతకడం కష్టమే.

కిలో కూరగాయల ధర ఇలా...

బీన్స్	- 120
టమాట	- 50
పచ్చిమిర్చి	- 80
బీరకాయలు	- 50
కాకర కాయలు	- 50
క్యారెట్	- 50
బీట్‌రూట్	- 40
బెండకాయలు	- 50
దొండకాయలు	-50
ముల్లంగి	- 40
చిక్కుడు కాయలు	- 80
బంగాళదుంప	- 60
క్యాబేజీ	-60
దోసకాయ	- 30
క్యాలీఫ్లవర్	- 80
గోరు చిక్కుడు కాయలు	- 50
కీర దోసకాయ	- 40

ఆకుకూర కట్ట ధర ఇలా...

తోటకూర	-10
మెంతి ఆకు	- 10
పాలకూర	- 10
కొత్తిమీర	-30

తిరుమలయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లె గ్రామానికి గ్రామానికి బండా తిరుమలయ్య మతి చెందాడు. ఆయన మృతదేహాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కష్ణ కిషోర్ సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచి దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, పాముల వెంకట రమణ తదితరులు ఉన్నారు.

పొగాకు బేళ్ల కొనుగోలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి సతుకుపాడు, కె.అగ్రహారం, మూగచింతల, గుర్రపడియా, నెన్నూరుపాడు గ్రామాలకు చెందిన రైతులు 1,159 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,062 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 97 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.360, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.302.82 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

డాక్టర్ చాపల వంశీకృష్ణ

ప్రజాశక్తి-కొత్తపట్నం

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న డాక్టర్ శాంతకుమారి

విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. డాక్టర్ చాపల వంశీకష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి కోసం శుక్రవారం వివిధ కార్యక్రమాలు చేపట్టారు. కొత్తపట్నం హైస్కూల్‌కు దూరప్రాంతాల నుంచి బాలికలు బడి మానకుండా చేసేందుకు 120 మందికి ఉచితంగా ఆర్‌టిసి బస్సు పాస్‌లు అందజేశారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫొటోలతో ప్రత్యేకంగా తయారు చేసిన 500 నోటు పుస్తకాలు మరియు సిమెంట్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీ కష్ణ మాట్లాడుతూ కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. డాక్టర్ శాంతకుమారి మాట్లాడుతూ విద్యార్థు లందరూ బాగా చదువుకోవాలన్నారు. విద్యాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శ్రీదేవి, పిన్ని వెంకటేశ్వర్లు, చాపల చిరంజీవి, శ్రీరామ్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్‌కుమార్, పున్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మారంవెంకారెడ్డి,డాక్టర్ జవహర్

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

మారం వెంకారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మారం చినపేరిరెడ్డి వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ మారం చినపేరిరెడ్డి పేరున గత 25 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న మారం వెంకారెడ్డిని అభినందించారు. మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి చినపేరిరెడ్డి పేరుతో ఆనవాయితీ తప్పకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పి. గంగయ్య, ఆముదాలపల్లి రామబ్రహ్మం,జి సుందరరామిరెడ్డి, సోమా శేషాద్రి,బడే అయ్యపురెడ్డి, మారం పురుషోత్తం రెడ్డి, కడవ రామకృష్ణ, సిహెచ్. అశోక్, పేరం శ్రీను, ఆలపాటి నరసింహారావు,కోటా రాములు, కొండలరావు, ప్రశాంత్ , దశరధరెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులో పరిశీలిస్తున్న డిఎస్‌పి అశోక్ వర్ధన్

బ్యాంకులో చోరీకి యత్నం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

గుర్తుతెలియని మహిళ బ్యాంకు తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించి చోరీకి యత్నించింది. ఈ ఘటన మండల పరిధిలోని మేడపి గ్రామంలోనున్న యూనియన్ బ్యాంకులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. బ్యాంకు ఉద్యోగులు రోజులాగే శుక్రవారం విధులకు హాజరయ్యారు. ఓ ఉద్యోగి లాకర్ తెరిసేందుకు వెళ్లగా అక్కడ ఓ తాళం కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సాంబశివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దర్శి డిఎస్‌పి అశోక్‌వర్ధన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సిబ్బంది సిఐ శరత్ బాబు ఆధ్వర్యంలో ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి ఓ గుర్తు తెలియని మహిళ వెనుక వైపు గోడ దూకి బ్యాంక్ ఆవరణలోకి ప్రవేశించింది. తూర్పు వైపు వున్న ఇనుప షటర్, తలుపుకు వున్న తాళం పగులగొట్టింది. అనంతరం లోనికి ప్రవేశించి సీక్రెట్ లాకర్ వద్దకు వెళ్లింది. తనవద్ద వున్న తాళాలతో సీక్రెట్ లాకర్ తాళం తీసేందుకు ప్రయత్నించింది. ఎంతకు తాళం రాలేదు. దీంతో వెనుదిరిగి వెళ్లిపోయింది. పోలీసులు బ్యాంకు సమీపంలోని రోడ్డు వైపు వున్న దుకాణాల సీసీ కెమెరాల ఫుటేజీ సేకరించారు. అందులో బ్యాంకులోకి ప్రవేశించి మహిళతో పాటు మరో వ్యక్తి వున్నట్లుగా గుర్తించారు. సిసిపుటేజీ ఆధారంగా బ్యాంకులో చోరీకి యత్నించిన నిందితులను గుర్తించి త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ఎస్‌సి రిజ్వరేషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

ప్రజాశక్తి మద్దిపాడు

ఎస్‌సి రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సహజ న్యాయసూత్రాలను బతికించిందని ఎంఆర్‌పిఎస్ మండల మాజీ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ తెలిపారు. సుప్రీంకోర్టు తీరుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ మద్దిపాడులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎంఆర్‌పిఎస్ ఉద్యమ చరిత్రలో ఈ తీర్పు మాదిగ ప్రజల్లో ఆనందం కలిగించినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోసం ఎస్‌సి వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వటం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య, వినోద్, విజయ్ రాజు, చిన్న, జోసఫ్, అక్కయ్య, డేవిడ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని అడ్వకేట్, మండల పరిధిలోని ఘడియాపూడి గ్రామానికి కావూరి సీమోను తెలిపారు. ఈ తీర్పు బలహీనవర్గాల అభివద్ధికి తోడ్పడుతుందన్నారు. వర్గీకరణ కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న మాదిగలకు శుభపరిణామమని తెలిపారు. 30 సంవత్సరాల ఎంఆర్‌పిఎస్ ఉద్యమ చరిత్రలో ఈ తీర్పు మాదిగ ప్రజల్లో ఆనందం కలిగించినట్లు తెలిపారుఎస్‌సి వర్గీ కరణ సాధన కోసం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పోరాటం చేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, మందకష్ణ మాదిగకు ఈ సందర్భంగా కావూరి సీమోన్ కృతజ్ఞతలు తెలిపారు.

డీజీపీని సత్కరిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

డీజీపీకి ఎంఎల్ఎ కొండయ్య సత్కారం

ప్రజాశక్తి - చీరాల

మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో డిజిపి సిహెచ్ ద్వారక తిరుమలరావును చీరాల శాసన సభ్యులు ఎంఎం కొండయ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించారు. పూల మెక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సిఐలు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

సిఐ శేషగిరిరావు

మార్టూరు అర్బన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా మద్దినేని శేషగిరి రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు రేంజ్ విఆర్‌లో సీఐగా విధులు నిర్వహించిన ఆయన సాదారణ బదిలీలో భాగంగా వచ్చారు. సర్కిల్ పరిదిలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఎస్‌వి రాజశేఖరరెడ్డిని గుంటూరు రేంజి విఆర్‌కు అటాచ్ చేశారు. శేషగిరిరావును ఎఎస్‌ఐలు సైదా, భాషా, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రాజేష్, రామకోటేశ్వరరావు అభినందించారు.

సిఐ కె వెంకటరావు

సంతమాగులూరు : సంతమాగులూరు నూతన సిఐగా కె వెంకటరావు సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గుంటూరు సీసీ నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన సిఐ నరసింహారావు గుంటూరు రేంజి విఆర్‌కు బదిలీ అయ్యారు. నూతన సీఐ వెంకటరావుకి ఎస్ఐ పి సురేష్ పూల మొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వై రామకృష్ణ

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - అద్దంకి

కౌలు రైతులు అందరికీ వ్యవసాయ రుణాలు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు కార్డు ఉన్న ప్రతి రైతుకు పంట రుణం మంజూరు చేయాలని కోరారు. 10వేల కౌలు గుర్తింపు కార్డులు అందించామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు పంట రుణం మంజూరు చేయాలని కోరారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకృష్ణ, ఎడిఎ కె ధనరాజ్, మార్టూరు ఎడిఎ శ్రీనివాసరావు, ఎఓ కొర్రపాటి వెంకటకృష్ణ, బల్లికురవ ఎఓ కుమారి, సంతమాగులూరు ఎఓ లావణ్య, కొరిశపాడు ఎఓ శ్రీనివాసరావు, పంగులూరు ఎఓ సుబ్బారెడ్డి, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు గ్రామంలోని కంటి ఆసుపత్రి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిన్నవంతెన సెంటర్, మాస్కో బజార్, ఉప్పరపాలెం, గంగమ్మ దేవాలయం ప్రాంతాల్లో శనివారం ఉదయం 8నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు విద్యుత్ లైన్ మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాంబాబు తెలిపారు.

పోస్టల్ బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

సిరిపూడీ పోస్టల్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కార్యాలయంలో వినతి పత్రం శుక్రవారం అందజేశారు. మోసపోయిన పోస్టల్ ఖాతాదారులు సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీగా గత కొన్ని రోజులుగా దశాలవారి ఆందోళనల్లో భాగంగా అనగాని శివప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ గౌరవ అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. పోస్టల్ ఖాతాదారులను మోసం చేసిన నిందితుడు ఓడుగు గోపిమనోజ్‌వర్మకు పోస్టల్ శాఖలో కొంత మంది సిబ్బంది, అతని కుటుంబ సభ్యులు సహకారం ఉన్నదని తెలిపారు. కావున దీనిలో భాగస్వామ్యమైన అందరి మీదా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయ స్థానం ముందు లొంగిపోయిన నిందితుడుని పోలీస్ కస్టడీకి తీసుకుని బాధితులకు తిరిగి డబ్బులు చెల్లించేలాగా చూడాలని కోరారు. కొంత మంది ఖాతాదారులకు ఎటువంటి పాస్ పుస్తకాలు లేకపోవటంతో డబ్బులు రావేమోనని ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వారికి ఈప్రాంత ప్రజా ప్రతినిదిగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ భరోసా

వినతి పత్రం అందజేస్తున్న పోస్టల్ బాధితులు

కల్పిస్తు జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ స్పందిస్తూ అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ ద్వారా మోసపోయిన బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. నేరుగా రూరల్ సీఐ మల్లికార్జునరావుకు బాధితుల సమస్యను వివరించారు. కార్యక్రమంలో సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ అధ్యక్షులు ఎ కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు కె సాల్మన్ రాజు, సికె నాగేశ్వరరావు, ఉ మల్లేశ్వరి, ఎల్ వెంకటేశ్వరమ్మ, పి శివపార్వతి, పి బాపమ్మ పాల్గొన్నారు.

కార్మికులను కొనసాగించాలి : సిఐటియు

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు పంచాయతీలో గత నుండి పనిచేస్తున్న టెండర్ వర్కర్లతోనే పని చేయించాలని సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య డిమాండ్ చేశారు. పంచాయతీలో కొత్తగా వేసిన టెండర్లు అవకతవకలతో కూడుకొని ఉన్నాయని అన్నారు. టెండర్లను పాలకవర్గం ఆమోదించే వరకు పారిశుధ్య కార్మికులు, వాటర్ వర్క్స్ కార్మికులు పనిలోకి రాకుండా అడ్డుపడుతున్నారని పంచాయతీ కార్మికులు రోడ్డు ఎక్కారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈఓఆర్డీ ఆదేశాల మేరకే కార్మికులను పనిలో నుంచి ఆపామని పంచాయితీ ఈఓ చెప్పడంతో టెండర్ కార్మికులు ఎండిఓ కార్యాలయంలోని ఈఓఆర్డీ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. దీంతో ఎండిఓ జోక్యం చేసుకొని టెండర్లు మారితే కార్మికులను మార్చాల్సిన అవసరం లేదని, కొత్త టెండర్ ఆమోదించేవరకు టెండర్ కార్మికులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు చెల్లించే విధంగా అమలు చేయాలని ఆదేశించారు. అనేక సంవత్సరాలుగా పంచాయతీలో 25మంది టెండర్ కార్మికులు పని

ఎంపిడిఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

చేస్తున్నారు. ఒక్కసారిగా విధుల్లోకి హాజరు కావద్దంటే ఎక్కడికి వెళతారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు, సిఐటియు నాయకులు జోక్యం చేసుకొని ఎంపిడిఓ చెప్పిన విధంగా పాత కార్మికులతోనే పరిచేయాలని, టెండర్ ఫైనల్ అయ్యేవరకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. టెండర్ ఫైనలైన తర్వాత టెండర్‌లో పేర్కొన విధంగా జీతాలు ఇస్తారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి బాలిగ శివపార్వతి, గ్రామ పెద్దలు దగ్గుబాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తెలుగువారి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన 'పింగళి'

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ పతాకానికి రూపకల్పన చేసి తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన పింగళి వెంకయ్య చిరస్మరణీయులని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా ఫోరం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడారు. మువ్వన్నెల జాతీయ జెండా తెలుగు వారి ఘనతను చాటు చాటుతోందని అన్నారు. తెలుగువారికి తరతరాలకు తరగని పేరు, ప్రఖ్యాతులను ఆర్జించి పెట్టిన పింగళి రుణం భారతీయులు తీర్చుకోలేనిదని అన్నారు. జాతి అస్తిత్వానికి, మనుగడకు మూలమైన త్రివర్ణ పతాకాన్ని అందించారని అన్నారు. అనేక దేశాల జెండాలు పరిశీలించి మన జాతీయ పతాకాన్ని రూపొందించారని అన్నారు. స్వాతంత్ర

పింగళి వెంకయ్యకు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

పోరాటానికి ఆయుధాన్ని అందించారని అన్నారు. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ఆయన పాల్గొనడం విశేషమని గుర్తు చేశారు. ఎవివి ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేద్దాం

ప్రజాశక్తి - కర్లపాలెం

రెడ్ క్రాస్ సొసైటీ ఆశయ సాధనకు కృషి చేద్దామని రెడ్‌క్రాస్ అధ్యక్షులు, తహశీల్దారు ఎస్ వెంకటరత్నం అన్నారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయనను రెడీ క్రాస్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ అధిక సభ్యులను చేర్పించి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్దామని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్, ఈ పోలీసురావు, ఎం పరమానంద కుమార్, పి ధనుంజయ్, బి రాజేష్, జి వెంకటరెడ్డి, పి వెంకటనాథ్ పాల్గొన్నారు.

తహశీల్దారును కలిసిన రెడ్ క్రాస్ సభ్యులు

అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తా

ప్రజాశక్తి - బాపట్ల

గడచిన ఐదేళ్లు ఎలాంటి భరోసా అందని సామాన్య ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసన సభ్యులు వేగేసిన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యలపై అర్జీల స్వీకరణ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ప్రజలు సత మతం అయ్యారని అన్నారు. పట్టణంలో తన క్యాంపు కార్యాలయంలో ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలు తెలుపు కోవాలని అన్నారు. పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుండి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలి వస్తున్నారని అన్నారు. ఐదేళ్లలో వైసీపీ పాలకుల బాధితులే ఎక్కువ మంది తమకు న్యాయం చేయాలని రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్య పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల అర్జీలు ఎంత మేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్ ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు

ఇనాం భూములు వేగంగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - పర్చూరు

జిల్లాలో ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న ఇనాం భూములు, ఎస్టేట్ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు ఆదేశించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏదుబాడు, చెన్నుబొట్ల అగ్రహారం గ్రామ రైతులతో ఆయన శుక్రవారం సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు వెయ్యి మంది రైతులు ఇనాం భూ సమస్యల వల్ల ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ రవీందర్, తహశీల్దారు బ్రహ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

గుల్లపల్లిలో జెవివి వార్షిక సభ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఈనెల 47న ఆదివారం గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా 18వ వార్షిక సభ నిర్వహిస్తున్నట్లు కాటూరి నాగేశ్వరరావు, కుంచా రామ మోహనరావు, బాదావత్ సాంబయ్య నాయక్ తెలిపారు. సభకు ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా జెవివి గౌరవ అధ్యక్షులు కుర్రా రామారావు హాజరవుతారని తెలిపారు.

నేడు ముప్పవరం రానున్న మంత్రి

ప్రజాశక్తి - అద్దంకి

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం జె పంగులూరు మండలం ముప్పవరంలోని తెలుగుదేశం కార్యాలయంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని చిలకలూరిపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

స్కీం వర్కర్ల తొలగింపును నిరసిస్తూ

5న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్రంలో స్కీం వర్లరు, చిరుద్యోగులపై వేదింపులు, తొలగింపులను నిరసిస్తూ ఈ నెల 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం రమేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత స్కీం వర్కర్లు, చిరుద్యోగులపై వేధింపులు పెరిగిపోయాయని తెలిపారు. రాజకీయలకు అతీతంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మధ్యాహ్న బోజన పధకం కార్మికులను, పాఠశాల పారిశుధ్య కార్మికులను, విఓఎ, పీల్డ్ అసిస్టెంట్‌లను అధికార పార్టీ గ్రామ నాయకుల ఒత్తిడితో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా తొలగింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. చిరుద్యోగులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా వారి చేత స్వచ్ఛందంగా రాజీనామాలు చేయించేందుకు పూనుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీనామ చేయని వారి పట్ల అధికార పార్టీకి చెందిన గ్రామస్థాయి నాయకులు విధులకు ఆటంకాలు కల్పించడం, చిప్పకూడు తినిపిస్తామని బెదిరించడం చేస్తుంటే జిల్లా అధికారులు చోద్యం చూడటాన్ని తప్పుపట్టారు. ఈ పాటికే జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యి మందికి పైగా మధ్యాహ్న బోజన పథకం కార్మికులు, విఓఏలు, పీల్డ్ అసిస్టెంట్లు, మున్సిపల్ కార్మికులను తొలగించారని తెలిపారు. అంగన్‌వాడీ ఆయాల ప్రమోషన్స్ వెనక్కి తీసుకోవాలని జిల్లా శాసనసభ్యులు ఒత్తిడి చేయడం వేధింపుల తీవ్రతకు నిదర్శనమన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకు 30 నెలల నుంచి ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వకపోగా తొలగింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులు, తొలగింపులకు వ్యతిరేకంగా ఆగస్టు 5వతేదిన కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని స్కీం వర్కర్లు, చిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'ఆపరేషన్ గ్రీన్స్' అమలుపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో త్వరగా పాడైపోయే 22 పంటలకు రైతుల ఆర్థిక స్తోమత పెంపుకు, ఆపరేషన్ గ్రీన్స్ పథకంలో ఖర్చుచేసిన నిధులపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆహార తయారీ, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రావ్ నీత్ సింగ్ సమాదానమిస్తూ టమోటా, ఉల్లి, ఆలు గడ్డలు త్వరగా పాడై పోయే 22 పంటలకు సంబంధించి రైతుల ఆర్థిక స్తోమత పెంపునకు, ఉత్పత్తుల నష్టాల తగ్గింపుకు పిఎం కిసాన్ సంపద యోజన కార్యక్రమంలో ఆపరేషన్ గ్రీన్స్ పథకాన్ని 2018-19 నుండి కేంద్రం 2 భాగాలుగా అమలు చేస్తుందన్నారు. దీర్ఘకాలిక భాగంలో ధీర్ఘకాలిక అర్హత ఉన్న పంటల కోసం అమలు చేస్తున్న 52 ప్రాజెక్టులలో దేశం మొత్తంలో 3,38,074 మంది రైతులు, ఆంధ్రప్రదేశ్‌లో 77,140 మంది లాభపడినట్లు తెలిపారు. స్వల్పకాలిక భాగంలో రూ.119 కోట్లు సబ్సిడీ మంజూరు చేయగా దేశంలో 31,364 మంది రైతులు వారి ఉత్పత్తుల నిల్వ, రవాణాలలో లాభపడ్డారన్నారు. ఈ పథకం దీర్ఘకాలిక భాగంలో టమోటా, ఉల్లి, ఆలు గడ్డలు త్వరగా పాడై పోయే 22 పంటలకు విస్తరించామన్నారు. దీంతో ఆహార తయారీ, మౌలిక సదుపాయాలు సష్టించడంతోపాటు, దొంగ నిల్వలు అరికడతామని తెలియజేశారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచుటకు "ధరల స్థిరీకరణ నిధి పథకాన్ని" 2014-15 నుండి ప్రభుత్వం రూ.27,489 కోట్లతో అమలు చేస్తుందన్నారు. ఈ పథకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 మామిడి ప్రాజెక్టులు, 1 టమోటా ప్రాజెక్టు, 12 రొయ్యలు ప్రాజెక్టులు మొత్తం 16 ప్రాజెక్టులు అమలవుతున్నాయన్నారు. దేశంలో మొత్తంలో పలు పంటలకు 36 ప్రాజెక్టులు అమలు చేస్తున్నామన్నారు. ఉల్లి ధరలలో అస్థిరత ఏర్పడినపుడు, ఈ పథకంలో రైతుల వద్ద ఉల్లి కొని -నిల్వచేసి, మార్కెట్‌కు సరుకు రాని నెలలలో ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

కామాంధులను అరెస్టు చేయాలి

దళిత నేత నీలం నాగేంద్రం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అధికారులతో మాట్లాడుతున్న నాగేంద్రం

కొత్తపట్నం మండలం మోటుమాల కెజిబివిలో చదువుతున్న విద్యార్థిని బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారానికి పాల్పడి తల్లిని చేసిన కామాంధులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్ సఖిలో వైద్య చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్యంపై సఖి కోఆర్డినేటర్ జ్యోతి సుప్రియను అడిగి విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి చెందిన ఎస్‌టి(కోయ) కుటుంబం ఉపాధి కోసం చీమకుర్తి మండలం మర్రి చెట్ల పాలెం గ్రామానికి 10 ఏళ్ల క్రితం వచ్చారని, తండ్రి కుటుంబ బంధాలను తెంచుకొని వెళ్లిపోయాడు. తల్లి సంరక్షణలో బాలిక పెరుగుతూ మోటుమాల కెజిబివిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుందన్నారు. ఈ క్రమంలో అద్దంకి మండలం శాంతినగర్ కాలనీకి చెందిన సైదుబాబు బాలికపై కన్నేసి కామ వాంఛ తీర్చుకున్నాడని, ఈ విషయాన్ని పసిగట్టిన అన్నపురెడ్డి వెంకారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు బాలికను బ్లాక్ మెయిల్ చేసి అత్యాచారం చేశారన్నారు. ఈ బాలిక డెలివరీ అయిన తర్వాత చీమకుర్తి పోలీస్‌లో ఈ ఘటనను పోక్సో యాక్ట్, ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్‌లో కేసు కట్టారన్నారు. ఈ కేసులో మోటుమాల కెజిబివి ప్రిన్సిపల్, సంబంధిత లెక్చరర్లను సస్పెండ్ చేయాలని బాధిత కుటుంబానికి రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య పాల్గొన్నారు.

'సప్త జ్యోతిర్లింగ' యాత్రను వినియోగించుకోండి

ఐఆర్‌సిటిసి ఏరియా మేనేజర్ ఎం.రాజా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారతీయ రైల్వే అనుబంధ సంస్థ ఐఆర్‌సిటిసి ఆధ్వర్యంలో సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర (భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు) ఈనెల 17 నుంచి 28 వరకు విజయవాడ నుండి నడుపుతున్నట్టు విజయవాడ ఐఆర్‌సిటిసి ఏరియా మేనేజర్ ఏం.రాజా తెలియజేశారు. ఒంగోలు రైల్వే స్టేషన్‌లోని విఐపి ల్యాంజ్‌లో శుక్రవారం ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర ఈనెల 17 నుండి 28 వరకు 12 రోజుల పాటు సాగుతుందని తెలిపారు. ఉజ్జయిని (మహాకాళేశ్వర్ అండ్ ఓంకారేశ్వర్), ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమనాథ్) పూణి (భీమా శంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (రిష్లేశ్వర్)లలో యాత్ర కొనసాగుతుందని తెలిపారు. స్లీపర్ క్లాస్ ఒక వ్యక్తికి 20,590, థర్డ్ ఏసీ రూ.33,015 , సెకండ్ ఏసీ రూ. 43,355లుగా టిక్కెట్ ధరలు నిర్ణయించామన్నారు. యాత్రలో భాగంగా రైలు ప్రయాణంలో రాత్రిళ్ళు బస, వాషింగ్ చేంజ్ కోసం హెూటళ్ళు, రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. రైలులోని ప్రతి కోచ్ కి ఒక ఎస్కార్ట్, సెక్యూరిటీ ఏర్పాటు చేస్తామన్నారు. పూర్తి వివరాలకు 9281030714, 9281495848 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు. సమావేశంలో ఐఆర్‌సిటిసి సూపర్‌వైజర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

11 కెవి జడ్పీ కాలనీ ఫీడర్ లో లైన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డిఇఇ జి.వినయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహరించాలని కోరారు.

కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వ్యక్తిని కాపాడిన ఒడ్డుకు చేరుస్తున్న దృశ్యం

జిల్లాలోని సూర్యలంక బీచ్ లో శుక్రవారం అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతున్న అచ్యుత్ మహేష్ అనే యువకుడిని సూర్యలంక అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ల కాపాడారు. బాపట్ల పట్టణం న్యూ సాగర్ బజార్‌కు చెందిన మహేష్ స్నేహితులతో కలిసి సూర్యలంక బీచ్ కు విహారానికి వచ్చాడు. మహేష్ ఎక్కువ లోతుకు వెళ్లి మునుగుతూ ఉండగా ఇంతలో ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతుండడంతో అది గమనించిన ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ల వెంటనే తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి యువకుడిని కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చారు. యాత్రికుడి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను యాత్రికులు అభినందించి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ యాత్రికుల రక్షణ కోసం సూర్యలంక సముద్ర తీరంలో పటిష్ఠ చర్యలు తీసుకున్నామన్నారు. సముద్రం తీరం వెంబడి గజ ఈతగాళ్లను నియమించామన్నారు. కొంతమంది యాత్రికులు పోలీస్ శాఖ సూచనలను, ఆదేశాలను మీరి సముద్రంలో ఎక్కువ లోతులోకి వెళ్లడం వల్ల ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. పోలీస్ శాఖ హెచ్చరికలను దష్టిలో ఉంచుకొని యాత్రికులు ఎవరు మద్యం సేవించి సముద్రంలో మునగ వద్దని, నిర్దిష్ట లోతులో మాత్రమే మునగాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సూచనలు యాత్రికుల భద్రత, రక్షణ కొరకు సూచించబడ్డాయని తెలిపారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టైలరింగ్ శిక్షణను ప్రారంభిస్తున్న దృశ్యం

సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ సయ్యద్ షహనాజ్ ఆధ్వర్యంలో ఒంగోలు సూర్యశ్రీ ట్రస్ట్ కార్యాలయం నందు ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకష్ణ సతీమణి సవిత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండవ సవిత మాట్లాడుతూ మహిళలకు, ట్రస్టులోని దివ్యాంగులకు ఈ ఉచిత టైలరింగ్ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. వారి జీవనోపాధికి సహకరిస్తుందని తెలిపారు. మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి మాట్లాడుతూ టైలరింగ్‌లో మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వటం వల్ల వారి కుటుంబ అవసరాలకు, జీవనోపాధికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ మహిళా విభాగం నాయకులు వడ్డెంపూడి సుజాత, కోసూరి శ్రీదేవి, షాబాన లక్ష్మి, జయవర్ధని, ట్రస్టులోని వికలాంగులు పాల్గొన్నారు.

మార్కా'పుర' పీఠంపై వీడని ఉత్కంఠ..

చైర్మన్ రేసు విషయంలో తగ్గేదేలే అంటున్న కనకదుర్గ

ప్రజాశక్తి-మార్కాపురం

డాక్టర్ కనకదుర్గ

మార్కా'పుర' పీఠంపై కొందరిలో ఆశలు రేకెత్తుతున్నాయి. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ గత మున్సిపల్ ఎన్నికల సమయంలో అనుకున్న ఒప్పందం ప్రకారం పదవీ కాలం ముగియనుండటంతో ప్రస్తుతం మార్కా'పుర' పీఠంపై ఉత్కంఠ నెలకొంది. చిర్లంచెర్ల తరువాత డాక్టర్ కనకదుర్గకు చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని అప్పట్లో ఒప్పందం కుదిరింది. డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ప్రస్తుతం 4వ వార్డు కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చైర్మన్ రేసులో ఎందరున్నా... తాను మాత్రం తగ్గేదేలే అని డాక్టర్ కనకదుర్గ గట్టి ప్రయత్నాల్లో ఉన్నారని తెలుస్తోంది.!

డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మార్కాపురంలో ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు. వైద్య వృత్తిలో కొనసాగుతున్న డాక్టర్ కనకదుర్గను వైసిపి రాజకీయాల్లోకి తీసుకువచ్చింది. మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తామని రాజకీయాల్లో దింపారు. రాష్ట్రంలో 2014లో టిడిపి అధికారంలో ఉండగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ రేసులో వైసిపి నుంచి ఎవ్వరూ ముందుకు రాలేదు. ప్రభుత్వం లేదని, ఎన్నికల్లో ఖర్చు చేసినా ఫలితం ఉండదని ఆశావహులు సైతం వెనక్కు తగ్గారు. వైసిపికి చైర్మన్ అభ్యర్థి అప్పట్లో కరువయ్యారు. డాక్టర్ కనకదుర్గ వైసిపి నేతలకు గుర్తుకు వచ్చింది. అప్పటి వరకు ఆమె రాజకీయాల్లోకి రావాలని ఆశ కూడా లేదు. డాక్టర్ కనకదుర్గను ఒప్పించి రాజకీయాల్లోకి తీసుకు వచ్చారు. అప్పట్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 10 మంది మాత్రమే వైసిపి తరపున కౌన్సిలర్లుగా గెలుపొందారు. టిడిపి తరపున 18 మంది, సిపిఎం ఒకరు, సిపిఐ ఒకరు చొప్పున గెలుపొందారు. వైసిపికి సరిపడే బలం లేకపోవడంతో డాక్టర్ కనకదుర్గ కౌన్సిల్ నందు ప్రతిపక్ష నాయకురాలిగా ఉండాల్సి వచ్చింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత జరిగిన మున్సిపల్ ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయి. రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉండటంతో ఆర్యవైశ్యులు తమకే కావాలని పట్టుబట్టారు. గతంలో డాక్టర్ కనకదుర్గకు హామీ ఇచ్చారు. ఏమి చేయాలో తెలియక అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చైర్మన్‌గా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణకు ముందుగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. పార్టీ పెద్దలు చెప్పడంతో డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఒకడుగు వెనక్కి తగ్గారు. గత ఎన్నికల్లో, మొన్న జరిగిన ఎన్నికల్లోనూ డాక్టర్ కనకదుర్గ ఆర్థికంగా పార్టీని ఆదుకున్నారు. వాస్తవంగా అనుకున్న ఒప్పందం ప్రకారం డాక్టర్ చెప్పల్లి కనకదుర్గకు చైర్మన్‌గా అవకాశం కల్పించాలి. అప్పట్లో జరిగిన ఒప్పందం కూడా అదే. చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ వ్యవహారశైలి కూడా స్వపక్ష కౌన్సిలర్లకు నచ్చలేదు. ఎలాగైనా పదవిలో నుంచి దించాలనే ఆలోచనలో కౌన్సిలర్లు ఉన్నారు. ఇక్కడ పంచాయతీ ఒప్పందం ప్రకారం జరగాలంటే వైసిపికి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, అన్నా వెంకటరాంబాబులు రంగంలోకి దిగాల్సిందేనని వైసిపి కౌన్సిలర్లు అంటున్నారు. డాక్టర్ కనకదుర్గ కూడా వైసిపి పెద్దలందరూ తనకు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ కోసం పట్టుబడడతారని తెలిసింది. ఈ దఫా మాత్రం చైర్మన్ పీఠం దక్కే వరకు తగ్గేదేలే అని డాక్టర్ కనకదుర్గ అన్నట్లు తెలిసింది. ప్రస్తుతం డాక్టర్ కనకదుర్గ కాలికి జరిగిన శస్త్ర చికిత్సతో విశ్రాంతిలో ఉన్నారు. మరో వారం రోజుల్లో వైసిపి ముఖ్య నేతలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నాగార్జునరెడ్డి, రాంబాబుల సహకారంతో పాటు కౌన్సిలర్ల మద్దతు కూడగట్టుకుంటారని డాక్టర్ కనకదుర్గ అనుచరులు చెబుతున్నారు.

మంత్రి రవికుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రజలు

శాస్వత ఎంవిఐ కార్యాలయం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మంత్రుల గ్రీవెన్స్ సెల్‌లో అర్జీల స్వీకరణ బాధ్యులుగా ఉన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్‌కు నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిలో ప్రస్తుతం తాత్కాలికంగా జరుగుతున్న మోటారు వాహన తనిఖీ కార్యాలయం పనులను శస్వత యూనిట్ కార్యాలయంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రం శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, వెలనాటి శ్రీనివాసరావు, ఆర్‌కె ట్రావెల్స్ రామకృష్ణ, ధూళిపాళ్ల సుబ్బారావు, కరి వేణు, చేబ్రోలు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధునికి పెన్షన్ చేస్తున్న సిబ్బంది

వైద్య చికిత్స పొందుతున్న వృద్ధునికి పెన్షన్ అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన భూపతి నాంచారయ్యే అనే వృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ తెనాలి వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆయనకు పంచాయతీ బిల్ కలెక్టర్ శేషు రెడ్డి తెనాలి వైద్యశాలకు వెళ్లి శుక్రవారం పెన్షన్ అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రూ.4 వేల వృద్ధాప్య పెన్షన్‌ను ఏ ఒక్కరూ మిస్ కాకూడదనే ఉద్దేశంతో వైద్య చికిత్స పొందుతున్న వ్యక్తికి వైద్య ఖర్చు నిమిత్తం తోడ్పడుతాయనే దృక్పథంతో పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు బిల్ కలెక్టర్ శేషురెడ్డితో పెన్షన్ పంపించి ఇప్పించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

తహసీల్దార్ శ్రీనివాసరావు సత్కరిస్తున్న డీలర్లు

తహశీల్దార్ శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన మేకా శ్రీనివాసరావును రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దుశ్యాలువాతో సత్కరించారు. తొలుత డీలర్లను పరిచయం చేసుకున్నారు. రేషన్ పంపిణీ విధానంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ చౌక ధరల దుకాణం ద్వారా ప్రజలకు రాయితీపై సరుకులు అందజేస్తుందని తెలిపారు. వీటితోపాటు ప్రభుత్వం అమలు పర్చే సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు చేరే విధంగా డీలర్లు చొరవ చూపాలని తెలిపారు. కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి కొలతలు

శిధిలావస్థకు చేరిన తహశీల్దారు కార్యాలయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత 25ఏళ్ల క్రితం నిర్మించిన తహశీల్దారు కార్యాలయం శిథిలావస్థకు చేరటం పల్లపు ప్రాంతంగా ఉండటంతో దాని స్థానంలో నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందడం తో సర్వేయర్ గురువారం కొలతలు నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంతో పాటు ఎంపిడిఓ కార్యాలయం ఒకే ప్రాంగణంలో ఉన్నప్పటికీ తాహశీల్దారు కార్యాలయం ఆనాడు నిర్మించిన విధంగానే నేటికీ కొనసాగుతూనే ఉంది. దీనిలో ఎలాంటి అభివృద్ధి చేపట్టకపోవడంతో పెరిగిన రెవెన్యూ వ్యవస్థకు అనుగుణంగా ఈ భవనంలో ఉన్న గదులు చాలకపోవటం ప్రభుత్వం అమలుపరిచే వివిధ రకాల సమావేశాలకు ప్రత్యేక మందిరం లేకపోవ డంతో అధికారులు అన్ని విధాలుగా అవస్థలకు గురవుతూనే ఉన్నారు. ఆయా గ్రామాల వీఆర్‌ఓలు కార్యాలయం లో ప్రత్యేకించి ఎలాంటి గదులు లేకపోవడంతో వారి రికార్డులు భద్ర పర్చుకోవడనికి, రికార్డు పనులు చేసుకోవడానికి అవకాశం లేక భవనం పైనే చెట్ల నీడన కార్యకలాపాలు కొనసాగించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కార్యాలయం ఇరువైపులా ఉన్న రహదారులు ఎత్తుగా ఉండటంతో కురిసే వర్షపు నీరు పల్లపు ప్రాంతంలో ఉన్న కార్యాలయ ప్రాంగణంలోకి చేరి తీవ్ర ఆటంకంగా మారుతుంది.

విపత్తుల సమయంలో అవస్థలు

భట్టిప్రోలు మండలం కృష్ణా నది పరివాహక ప్రాంతం కావటమే కాక తీర ప్రాంతం కూడా కావడంతో వరదలు, విపత్తుల సమయంలో ప్రజల రక్షణ సౌకర్యార్థం ప్రభుత్వం వివిధ ప్రాంతాల నుండి అధికారులను నియమిస్తూ ఉంటుంది. ఆ సమయంలో రాత్రి అనక, పగలనకా బయట నుండి వచ్చే అధికారులు కార్యాలయం ద్వారా కార్యకలాపాలు చేపడుతూ ఇక్కడ ఉండటానికి అనుకూలంగా లేకపోవడంతో బయట నుండి వచ్చే అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ సమయంలో అందరిని సమీక్షించడానికి సమావేశ మందిరం లేకపోవడంతో పక్కనున్న ఎంపిడిఓ కార్యాలయ సమావేశం మందిరాన్ని వినియోగించుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అంతేకాక ప్రభుత్వం నిత్యం జరిపించే కాన్ఫరెన్స్‌లకు కూడా వివిధ శాఖల అధికారులు తహశీల్దారు కార్యాలయానికి హాజరవుతూ ఉంటారు. చిన్న చిన్న గదులుగా ఉన్న కార్యాలయంలో విసీలు జరుపుకోవటం అధికారులకు తలకరించిన భారంగా మారింది. ఇలాంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రెవెన్యూ అధికారులకు నేటి రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో భట్టిప్రోలు తహశీల్దారు కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తహశీల్దారు మేక శ్రీనివాసరావుకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో ఉన్న పరిచయం కూడా నూతన భవన నిర్మాణానికి వీలు కుదిరిందని చెబుతున్నారు. ఈ ఆదేశాల మేరకు సర్వేయర్ ప్రస్తుతం ఉన్న భవన విస్తీర్ణం, దీనికనుగుణంగా కాళీ ప్రాంతాన్ని కొలతలు వేసి రికార్డు సిద్ధం చేస్తున్నారు. నివేదికలు ఉన్నతాధికారులకు అందిన అనంతరం మంత్రి ద్వారా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నట్లు పలువురు రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు.

నూతన భవనానికి కొలతలు తీస్తున్న సర్వేయర్

బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్దార్లు

ప్రజాశక్తి - అద్దంకి

తహశీల్దారు శ్రీచరణ్

రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్న తనను సంప్రదించ వచ్చని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు శ్రీ చరణ్ అన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దారుకు రెవిన్యూ సిబ్బంది స్వాగతం పలికారు. డిప్యూటీ తహశీల్దారు, ఆర్‌ఐ, ఎఎస్‌ఓ అమర్నాథ్ పాల్గొన్నారు.

వేటపాలెం : సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు పి పార్వతి హెచ్చరించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కోరారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు గరిక మహేశ్వరి, డిటి ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ జగదీష్, వీఆర్‌ఓలు ఎం సత్యం, డేగల సత్యనారాయణ, శివారెడ్డి, కోటేశ్వరరావు, ప్రశాంతి పాల్గొన్నారు.

తహశీల్దారు పార్వతి

మార్టూరు రూరల్ : నూతన తహశీల్దారుగా ప్రశాంతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సంతమాగులూరు తహశిల్దారుగా విధులు నిర్వహించిన ఆమె సాదరణ బదిలీల్లో భాగంగా మార్టూరు తహశిల్దారుగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు డిటిలు శివ శ్రీనివాస్, కోదండరాం, ఆర్‌ఐ రెహమాన్ అభినందనలు తెలిపారు.

తహశీల్దారు ప్రశాంతి

మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

పొగాకు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని పొగాకు నియంత్రణ లీగల్ అడ్వైజర్ పి శివ శంకర్ అన్నారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం నియంత్రణపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల ఆవరణంలో ధూమపానం చేయడం, పొగాకు ఉత్పత్తుల విక్రతలకు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ మాట్లాడుతూ పొగాకు, వాటి ఉత్పత్తులను వాడటం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. డిఐఓ వెంకటేశ్వర్లు, సౌజన్య, ఎంఈఓ నిరంజన్, ఎస్ఐ రాంబాబు, ఎంవిఐ రంగారావు, పి సుజాత, బి రమేష్ పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువతకు పొగాకు, మారకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల నియంత్రణపై వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు తెలిపారు. సదస్సులో డి రాజశేఖర్, డాక్టర్ పిహెచ్ అనిత, డాక్టర్ నీటి ప్రసాద్, ఎన్ఎపసి కన్వీనర్ డాక్టర్ ఎ దాస్, వి రామకృష్ణ మాట్లాడారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - వేమూరు

రైతులు భూసార పరీక్షలు తెలుసుకుని యాజమాన్య పద్ధతులు పాటించి మెరుగైన ఉత్పత్తులను పొందాలని వ్యవసాయ సహాయ సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్ సూచించారు. వేమూరు రైతు సేవా కేంద్రంలో రైతులకు గుంటూరు ఆత్మ సౌజన్యంతో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎఓ సిహెచ్ సునీత అధ్యక్షత వహించారు. సదస్సులో ఎడిఎ మాట్లాడుతూ భూసార పరీక్షలు, విత్తన శుద్ధి వంటి సస్యరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. భూసారానికి అనుగుణంగా ఎరువుల వినియోగించాలని తెలిపారు. భూమికి అవసరమైన సత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ఎరువులను మోతాదు ప్రకారం వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ శాస్త్రవేత్త జై రాధాకృష్ణ, ఏరువాక కో ఆర్డినేటర్ మురళి నాయక్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ బాలపాప, ఎంపీఈఓలు, విఎఎలు పాల్గొన్నారు.

చర్చ వేదిక లేదని పత్రం రాయిస్తున్న పోలీసులు

చర్చా వేదికలకు అనుమతి లేదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా ఈనెల 3న స్థానిక రథం సెంటర్లో అశోక్ బాబు చేసిన ఆరోపణలు నిరూపించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చర్చా వేదికకు పోలీసుల అనుమతి లేదని రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడారు. ఈ ప్రాంతంలో కోడి పందాలు, పేకాట ఆటలు సాయిబాబా ఆడిస్తున్నట్లు వైసిపి నాయ కులు అశోక్ బాబు నాలుగు రోజుల క్రితం ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణల నేపథ్యంలో తనపై చేసిన ఆరోప ణలు నిరూపిస్తే తాను బహిరంగంగా రథం సెంటర్లో ఉరి వేసుకుంటానని సాయిబాబా వ్యాఖ్యానించారు. ఈ నెల 3న చర్చ వేదిక ఏర్పాటు చేస్తానని, ఆ చర్చ వేదికకు వచ్చి ఆరోపణలు నిరూపించాలని అశోక్ బాబును డిమాండ్ చేశారు. 2రోజుల క్రితం చర్చా వేదిక అనుమతి కావాలని పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. దీంతో బాపట్ల డిఎస్పి భట్టిప్రోలుకు వచ్చి సాయిబాబాను కలిసి చర్చా వేదికల ద్వారా ఇరుపార్టీల మధ్య గొడవలు చెలరేగే అవకాశం ఉందని, ముందు జాగ్రత్త చర్యలో భాగంగా 30యాక్ట్ అమలు చేస్తున్నట్లు డీఎస్పీ ప్రకటించారు. చర్చా వేదికలు జరిపేది లేనట్లుగా తమకు రాత పూర్వ కంగా రాస ఇవ్వాలని కోరడంతో సాయిబాబా చర్చా వేదికను విరమించుకొని పోలీసులకు రాతపూర్వకంగా తెలిపారు. రేపల్లె, చుండూరు సిఐలు శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు ఉన్నారు.

5న టిడిపి సమావేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈనెల 5న సాయంత్రం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో తెలుగుదేశం విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగే సమావేశానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు హాజరు కావాలని కోరారు.

స్పందన అర్జీ పరిష్కరించకుండానే...

పరిష్కారమైనట్లు సందేశం

- ఇంకొల్లు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దోపిడీ
- జిల్లా గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదుకు అడ్డగోలు సమాధానం
- పని జరగకుండానే "మీ సమస్య పరిష్కారమైంది" అని మెసేజ్

ప్రజాశక్తి - పంగులూరు

రిజిస్ట్రేషన్ కోసం అధికారుల దగ్గరికి వెళ్లిన ప్రజలను అధికారులు నానా ఇబ్బందులు పెడుతున్నారు. రకరకాల కాగితాలు పేరుతో సమస్యలు సృష్టించి, లంచాలు దండుకుంటున్నారు. ఇదేమని జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నా, పైకి సమస్య పరిష్కరించినట్లే కనిపించి ప్రజలను అపహాస్యం చేసే కార్యక్రమాలకు అధికారులు శ్రీకారం చుడుతున్నారు. సాక్షాత్తు కలెక్టర్ ముందే సమస్య వివరించినా, పరిష్కరించేందుకు మాత్రం అధికారులకు మనసు కలగటం లేదు. పైగా మీ సమస్య పరిష్కారమైందని మెసేజ్లు పెడుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. లంచాలు ఇవ్వలేక, అధికారుల చుట్టూ తిరగలేక, నెలలు గడిచినా సమస్యలు పరిష్కారం కాక, ప్రజలు యాతన పడుతున్నారు. మొండి సమస్యలనైనా పరిష్కరిస్తారన్న నమ్మకంతో గ్రీవెన్స్‌కు వెళ్తే సమస్య పరిష్కారం కాకపోగా తమను అమాయకులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చందలూరుకు చెందిన పెంట్యాల కాంతయ్య అదే గ్రామానికి చెందిన పంతంగి మాణిక్యమ్మ దగ్గర 1990లో సర్వే నెంబరు 734లో 10 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేశాడు. తరువాత తనకున్న ఏకైక కుమారుడు వెంకట సుధాకరరావుకు 2008లో గిఫ్ట్ కింద రాసి ఇచ్చాడు. అయితే ఇప్పుడు వెంకట సుధాకరరావు పిల్లల ఫీజులకు కుటుంబ అవసరాలకు డబ్బులు అవసరమై ఆ 10 సెంట్లు స్థలాన్ని అమ్మకానికి పెట్టాడు. దాన్ని అమ్ముకునేందుకు ఒక వ్యక్తితో మాట్లాడుకున్నాడు. కొనుగోలు చేయాలనుకున్న వ్యక్తి తన పేరున రిజిస్ట్రేషన్ చేయిస్తే డబ్బులు ఇస్తానని ఆ స్థలం రిజిస్ట్రేషన్ కోసం వెంకట సుధాకరరావు ఇంకొల్లు సబ్ రిజిస్టర్ పివి సుష్మ దగ్గరకు వెళ్ళాడు. ఆమె రిజిస్ట్రేషన్ చేసేందుకు చందలూరు గ్రామం రీ సర్వే పూర్తయినందున ఆ స్థల ఎల్పిఎం నెంబర్ కావాలంది. ఎల్‌పిఎం నెంబర్ 4788

పెంట్యాల వెంకట సుధాకరరావు

కాగితం తీసుకువెళ్లి సబ్ రిజిస్టర్‌కు ఇచ్చారు. తరువాత విఆర్‌ఓ రిపోర్టు తీసుకు రమ్మంది. రిపోర్ట్ తీసుకెళ్లి ఇచ్చాక, సచివాలయ సర్వేయర్ రిపోర్టు కావాలంది. ఆ రిపోర్టు కూడా తీసుకెళ్లి ఇచ్చిన తర్వాత సచివాలయ సర్వేయర్, మండల సర్వేయర్ కలిసి ఉమ్మడిగా రాసి ఇచ్చిన రిపోర్టు కావాలని కోరింది. వారిద్దరూ రాసిన రిపోర్టు కూడా తీసుకెళ్లి ఇచ్చాడు. ఈ రిపోర్టులను అన్ని తీసుకొని 10సెంట్లు భూమికి సంబంధించి ప్రభుత్వ విలువ రూ.12లక్షలుగా ఉందని, అందుకుగాను రూ.91వేల చలానా తీయాలని చెప్పింది. సబ్ రిజిస్టర్ సుష్మ చెప్పిన మాట ప్రకారం రూ.91వేలు చలాన తీసి గత జులై 3న సబ్ రిజిస్టర్‌కు అందజేశాడు. నీ పని జరగాలంటే రూ.91వేలు తనకు ఇవ్వాలని, ఇస్తే వెంటనే నీ పని చేస్తానని సబ్ రిజిస్టర్ సుష్మ చెప్పిందని వెంకట సుధాకరరావు చెప్పారు. తాను అంత డబ్బు ఇచ్చుకోలేనని, ఎంత బ్రతిమాలిన తన మాట వినలేదని, నాలుగైదు సార్లు వెళ్లి చెప్పినా కూడా రూ.91వేలు ఇస్తేనే నీ పని చేస్తానని ఖరాఖండిగా చెప్పిందని వెంకట సుధాకరరావు ఆరోపించారు. తాను చేసేది లేక జూలై 7న కలెక్టర్ గ్రీవెన్స్‌కు బాపట్ల వెళ్లి సుధాకరరావు అర్జీ ఇచ్చాడు. అర్జీ చూసిన కలెక్టర్ జిల్లా రిజిస్టర్‌ను పిలిచి ఈ సమస్య పరిష్కరించమని ఆదేశించారు. ఈ రిజిస్ట్రేషన్ సమస్యను జూలై 18లోపు పరిష్కరిస్తానని జిల్లా రిజిస్టర్ తనకు హామీ ఇచ్చిందని వెంకట సుబ్బారావు తెలిపాడు. 18వరకు తనకు ఎలాంటి ఫోన్ గానీ, సమాచారం గానీ రాలేదని, అయితే 18న "మీ సమస్య పరిష్కారమైంది "అని తన సెల్ ఫోన్‌కు మెసేజ్ వచ్చిందని బాధితుడు తెలిపారు. తనకు తెలియకుండా తన సమస్య ఎలా పరిష్కారం చేస్తారని, తన స్థలం తనకు తెలియకుండానే రిజిస్ట్రేషన్ చేస్తారాని ఆశ్చర్యపోయిన సుధాకరరావు మెసేజ్ చూడగా సమస్య ఏమి పరిష్కారం మెసేజ్‌లో ఒక లింకు ఇచ్చారని, అది ఓపెన్ చేస్తే అందులో తాను ఇచ్చిన అర్జీ మాత్రమే ఉందని తెలిపాడు. మళ్ళీ తరువాత గ్రీవెన్స్‌కు వెళ్లి కలెక్టర్‌కు తెలిపాడు. తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై కలెక్టర్ మండిపడ్డారు. తరువాత జిల్లా రిజిస్టర్ తనను పక్కకు తీసుకువచ్చి నీ సమస్య ఏదో విధంగా పరిష్కరిస్తానని, తనను బుజ్జగించే ప్రయత్నం చేసిందని సుధాకరరావు అన్నారు. విచారణ కోసం ఇంకొల్లు సబ్ రిజిస్టర్ ఆఫీసుకు వచ్చిన జిల్లా రిజిస్టర్ సబ్ రిజిస్టర్ సుష్మతో కుమ్మక్కయి ఆమెను సెలవుపై పంపిందని తెలిపారు. తన సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదని, తన పిల్లల ఫీజులకు డబ్బులు కట్టలేక, కుటుంబ అవసరాలకు డబ్బులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పాడు. అధికారులు చేసిన నిర్వాకం వల్ల తాను భారీగా నష్టపోయానని, గతంలో తన స్థలాన్ని కొనుగోలు చేయడానికి అంగీకరించిన వ్యక్తి ఇప్పుడు ఆ స్థలాన్ని కొనుగోలు చేయనని చెప్పాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తన సమస్య పరిష్కారం కాకపోయినా పరిష్కారమైనట్లు మెసేజ్ రావడం తనను అవమానపరిచినట్లుగా ఉందని, సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ కొచ్చే తమలాంటి సామాన్య ప్రజలను అధికారులు మోసం చేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడంలో ఏ లోపం ఉందో తెలియటం లేదని అన్నాడు. ఇప్పటికైనా అధికారులు తన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి ఉన్న లోపం ఏమిటో తెలియజేయాలని, తన సమస్య పరిష్కరించాలని కోరారు.

వినతిపత్రం అందిస్తున్న గ్రంథాలయ అధికారి శివాజీ గణేశన్

గ్రంథాలయానికి భవనం నిర్మించండి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా కేంద్రమైన బాపట్లలో గ్రంథాలయానికి సొంత భవనం నిర్మించాలని కోరుతూ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మకు గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేశన్ వినతి పత్రం శుక్రవారం అందజేశారు. దశాబ్దాలుగా పాత అద్దె భవనంలోనే గ్రంథాలయాన్ని నిర్వహించాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రంథాలయ అద్దె భవనం స్థితిగతులను ఆయనకు వివరించారు. నూతన గ్రంథాలయం నిర్మించటం వల్ల విద్యార్థినీ విద్యార్థులకు, పట్టణ ప్రజలు, పాఠకులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. శాసన సభ్యులు నరేంద్ర వర్మ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించేందుకు సానుకూలంగా స్పందించారు. పురపాలక సంఘం నుంచి రావలసిన గ్రంథాలయ పన్ను బకాయిలను ఎమ్మెల్యేకు వివరించారు. గ్రంథాలయ అభివృద్ధికి తప్పనిసరిగా తన వంతు కృషి చేస్తానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరణం రవీంద్రబాబు, ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయి బాబా, గ్రంథాలయ పాఠకులు చిల్లర భవానిదేవి, శేషాద్రి నాయుడు, మల్లికార్జున్, జీవి, యార్లగడ్డ వెంకట సుబ్బారావు, ఉపేంద్ర, కిషోర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం అభినందనీయమని ఎంఇఒ ఎస్ నిరంజన్ అన్నారు. యంగ్ మెన్ వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు నాళం నరేష్ సహకారంతో సమకూర్చిన పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, పరీక్ష పేపర్లను పట్టణంలోని ఆజాద్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అందజేశారు. నాళం నరేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకుని, జీవితంలో ఉన్నత స్థితికి ఎదగాలని అన్నారు. తల్లి, దండ్రులు, గురువుల పట్ల విధేయత కలిగి ఉండాలని అన్నారు. హెచ్ఎం జి ప్రసాదరావు, బి శివరామకృష్ణ, మారం మణి, బొమ్మిశెట్టి వెంకట శివ వరప్రసాద్, ఇమ్మడిశెట్టి రాము, వీర్రాజు, సుజిత్ పాల్గొన్నారు.

టిడిపి నాయకులు నారాయణపై దాడి

ప్రజాశక్తి - చీరాల

గాయపడ్డ పిక్కి నారాయణ

టిడిపి నాయకులు పిక్కి నారాయణ అతని కుమారుడు వెంకటేష్‌పై పలువురు శుక్రవారం దాడి చేసి గాయపర్చారు. ఇటీవల పట్టణంలో గాయపడ్డ నారాయణ ఓ రెస్టారెంట్ ప్రారంభించారు. దీనికి సంబంధించి ఏర్పాటు చేసిన డెకరేషన్ విషయంలో పూల వ్యాపారికి ఇవ్వాల్సిన నగదు కొంత ఇచ్చినప్పటికీ ఇంకా ఇవ్వాల్సిన నగదు విషయంలో ఇరువురి మధ్య జరిగిన సంభాషణ దాడికి దారితీసింది. నగదు కోసం వచ్చిన పూలవ్యాపారికి చెందిన యువకులు నారాయణ అతని కుమారునిపై తీవ్రంగా దాడి చేసి గాయపర్చారు. దీంతో బాధితులు స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఘటనపై ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వేటపాలెం

గిరిజన మహిళలకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధా తెలిపారు. మండలంలోని రామన్నపేట పంచాయితీ వినాయకపురంట ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు పరీక్షలు చేస్తారని తెలిపారు. దగ్గు, జలుబు, జ్వరం, బిపి, సీజనల్ వ్యాధులకు సంబంధించిన రక్త పరీక్షలు చేస్తారని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందజేస్తారని తెలిపారు. మండలంలోని గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పర్చూరు : నేడు స్థానిక ఇందిరా కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి తెలిపారు. గతంలో ఇదే కాలనీలో అంటు వ్యాధులు ప్రబలి అనేక మంది అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో అక్కడ కొన్ని రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చెసిన విషయం అందరికీ తెలిసిందే. వర్షా కాలంలో వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందకుండ ముందు జాగ్రత్త చర్యగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అద్దంకి : మండలంలోని దేనువకొండలో ట్రైబల్ ఏరియానందు ప్రత్యేకంగా స్త్రీ ట్రైబల్ వాసులకు లీగల్ సర్వీస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ట్రైబల్ వాసులకు వైద్య శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక స్త్రీ ట్రైబల్ మెడికల్ క్యాంపుకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ హాజరై వైద్య సలహాలు, వైద్య సహాయం పొందవచ్చని తెలిపారు.

ఇంకొల్లు : ఈ నెల 4న ఆదివారం ఇంకొల్లు జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచితంగా కంటి వైద్య శిబిరం శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గుంటూరు పెదకాకాని శంకర్ నేత్ర వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వాళ్ళు ఆధార్ కార్డు తీసుకొని ఆదివారం ఉదయం 8గంటలకు హాజరు కావాలని సూచించారు.

వ్యాధి నిరోధక శక్తి పెంచే ఔషధం తల్లిపాలు

ప్రజాశక్తి - కారంచేడు

స్థానిక అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. మిషన్ శక్తి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, 6నెలల వరకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి, పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని వివరించారు.

సంతమాగులూరు : తల్లి బిడ్డకు ఇచ్చే మొదటి ముర్రుపాలు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుష్మారాణి తెలిపారు. మండలంలోని ఫత్తేపురం ఎస్సీ కాలనీ అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. అంగన్‌వాడి కార్యకర్తలు నిర్మలాదేవి, నారాయణమ్మ పాల్గొన్నారు.

పంగులూరు : తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యాన్ని స్తుందని, ప్రతి తల్లి బిడ్డకు తమ పాలు ఇవ్వాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. రెండేళ్ల వరకు తల్లిపాలు ఇస్తే బిడ్డకు ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో పంగులూరు అంగన్‌వాడి కార్యకర్త డి స్వర్ణలత, ఆయా వెంకటరమణమ్మ, ఆశా కార్యకర్తలు అంజమ్మ, అనురాధ, సంధ్య పాల్గొన్నారు.

వేటపాలెం : పిల్లల ఆరోగ్యమే దేశ సంపదని అంగన్‌వాడీ కార్యకర్త బి సరళ కుమారి అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని చెప్పారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రామన్నపేటలోని రావూరిపేట అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అంగనవాడి కార్యకర్తలు సరళ, భ్రమరాంబ, రమాదేవి, నాగమణి, హెచ్‌వి మాధురి, ఎఎన్ఎం రాములమ్మ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. సిడిపిఒ విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని, బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టిస్తే బిడ్డకు రోగనిరోధక శక్తి పెరగటమే కాక ఆరోగ్యవంతంగా ఎదుగుతారని సూచించారు. గ్రామంలో అవగాహన ర్యాలి నిర్వహించారు. గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆకుకూరలు తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఎసిడిపిఒ విజయరాణి, ఎఎన్ఎంలు రజిని, సుధా మాధురి, జ్యోతి పాల్గొన్నారు.

వర్గీకరణపై కోర్టు తీర్పు పట్ల హర్షం

ప్రజాశక్తి - అద్దంకి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెల్లడించిన నేపథ్యంలో ఉద్యమ రథసారధి మందకృష్ణ మాదిగ, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజుకు ధన్యవాదలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లో రోగులు, గర్భిణీలు, పారిశుధ్య కార్మికులకు టిడిపి ఎస్సీ సెల్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ లక్ష్మీశ్రుతి కీర్తి, వలపర్ల సుబ్బారావు, మందా ఆమోసు, కొలకలూరి సురేష్, పసుమర్తి పెద సామ్యూల్, పూనూరి సామ్యూల్, మున్నంగి లక్ష్మణ కవి, పూనూరి నరేంద్ర, పూనూరి నెహెమ్య, పసుమర్తి పురుషోత్తం, మున్నంగి సాల్మన్, అరిగెల ఏసుదాసు, మున్నంగి రవికుమార్, తూమాటి నాగేంద్రబాబు, కత్తి సుబ్బారావు, కావూరి నాగమ్మ, మున్నంగి సత్యవేణి పాల్గొన్నారు.

రేపల్లె : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పునకు సంతోషం వ్యక్తం చేస్తూ డప్పు వాయిద్యాలతో బైక్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. మంద కృష్ణ మాదిగ సారధ్యంలో 30ఏళ్లుగా సాగుతున్న వర్గీకరణ బిల్లుకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ సంబరాలు జరుపుకున్నారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆలూరు భిక్షాలు, బి భాస్కర్, చక్రపాణి, కె రవీంద్ర, ఎ డానియేల్, ఎన్ కిషోర్, ఎ సురేష్, గోపి, పి నాగేశ్వరరావు, బి వెంకటేశ్వరరావు, బుజ్జిబాబు, పి కోటేశ్వరరావు, బి సత్యనారాయణ, భూషణం, కూచిపూడి రవీంద్ర పాల్గొన్నారు.

'జార్జి కళాశాల'లో 'అలుగు పంగోలిన్'

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సమీపంలోని దరిమడు గ్రామ పరిధిలోని డాక్టర్ శ్యామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచంలో అంతరించి పోతున్న జీవుల్లో ఒకటైన అరుదైన జంతువు 'అలుగు పంగోలిన్' ప్రత్యక్షమైంది.

అలుగు పంగోలిన్'

గురువారం రాత్రి కళాశాలలోని బాలికల వసతి గృహం ఆవరణలో సంచరిస్తుండగా గుర్తించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు తెలిపారు. అరుదైన జంతువును గుర్తించి అటవీ శాఖాధికారుల దష్టికి తీసుకురావడం జరిగింది. డిఎఫ్ఒ విఘ్నేష్ అప్పావ్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది కళాశాలకు చేరుకున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్యలు 'అలుగు పంగోలిన్'ను సిబ్బందికి అప్పగించారు. ఇంతటి అరుదైన జీవి కళాశాల ఆవరణలోకి రావడం చాలా ఆనందంగా ఉందని, ప్రపంచంలో అంతరించి పోతున్న ఇటువంటి జంతువును క్షేమంగా కాపాడి అధికారులకు సమాచారం అందించి అప్పగించిన సిబ్బందిని కళాశాల అధినేత, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తో పాటు డిఎఫ్ఒ విఘ్నేష్ అప్పావ్ అభినందించారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు చర్యలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

ప్రజాశక్తి
కథనానికి
స్పందన

ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు చర్యలు చేపట్టినట్లు డిఇఒ సుభద్ర తెలిపారు. 'ఉపాధ్యాయుల కొరతతో ఇక్కట్లు' శీర్షికన శుక్రవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి డీఈవో సుభద్ర స్పందించారు. ఉపాధ్యాయుల కొరతను తీర్చాలంటూ డిప్యూటీ డిఈవోలు మరియు మండల విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నామన్నారురు. ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-కొండపి

కేరళలోని వైనాడు జిల్లాలో తీవ్ర వర్షాలతో కొండ చర్యలు విరిగిపడి 600 మంది పైగా గల్లంతైయ్యారు. ఈ విపత్తులో సర్వస్వం కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మిట్టపాలెంలో శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎక్కడ విపత్తు జరిగినా మొదట స్పందించే వాళ్లు కేరళవాసులేనన్నారు. అటువంటి గొప్ప సాంప్రదాయం కలిగిన వారు నేడు పెద్ద విపత్తును ఎదుర్కొంటున్నారని తెలిపారు. మన సహాయం చిన్నదే కావచ్చుని, విపత్తులో ఉన్న వారిని ఆదుకోవడం మానవతాధర్మమని తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం విపత్తులో ఉన్న వారి పట్ల వ్యవహరిస్తున్న తీరు అమానవీయమన్నారు. 600 మంది పైగా గల్లంతై, 300 మంది పైగా మతి చెంది, 200 మంది గాయాలతో ఆసుపత్రిలో ఉన్న పరిస్థితుల్లో ఈ దుర్ఘటనను జాతీయ విపత్తుగా గుర్తించకపోవడం, పార్లమెంటు జరుగుతున్న సందర్భంలో కనీసం చర్చించకపోవడం రాజకీయ దురుద్దేశపూరితమైనదని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కేజీ మస్తాన్, జిల్లా నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య, మండల నాయకులు సిహెచ్ అంకయ్య, కె. ఆదాం, సిఐటియు నాయకులు గడ్డం వందనం, జి.గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి న్యాయం చేస్తాం..

- 50 రోజుల్లో 10 వేలకు పైగా గ్రీవెన్స్‌కు అర్జీలు
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి..

ప్రజాశక్తి-అద్దంకి

ప్రజల నుంచి వస్తున్న అర్జీలకు న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. గత 50 రోజుల్లో 10 వేలకు పైగా వినతులు అందాయని ఆయన పేర్కొన్నారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి.. గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీదారులు సంతప్తి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు గొట్టిపాటి హామీ ఇచ్చారు. నాయకులు, అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కషి చేయాలని కోరారు.

– తన బిడ్డ చుండూరు కష్ణతేజకు 90 శాతం అంగవైకల్యం ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్న తన బిడ్డయందు దయ ఉంచి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి ముందు కష్ణతేజ తండ్రి చుండూరి బాబు వాపోయారు. దీనిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే స్పందించిన పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకున్నారు. బాబు కుటుంబానికి టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

– తాము టీడీపీకి చెందిన వాళ్లమని తమ కొడుక్కి పూర్తి అంగవైకల్యం ఉన్నా దివ్యాంగ పింఛన్ ఇవ్వడం లేదని పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం వాలే వీర నాగేశ్వరరావు వాపోయారు. గతంలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి సంతకం పెట్టించుకు రావాలని అధికారులు చెప్పగా.. ఆయన వద్దకు వెళితే సంతకం పెట్టలేదన్నారు. తన కొడుకు ఆరోగ్యం సక్రమంగా లేదని...పింఛన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

– గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని అసలు పట్టించుకోలేదని... అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించినందున తమపై దయ ఉంచి సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించాలని అగ్రిగోల్డ్ బాధితులు వినతిపత్రం అందించారు.

– నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరుకు చెందిన ఆకుల నారాయణ విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ నేతల దౌర్జన్యాలతో తాను ధాన్యం అమ్ముకోలేకపోతున్నానని చెప్పారు. వడ్డీలకు తెచ్చుకొని వడ్ల వ్యాపారం చేస్తున్న తాను వైసీపీ నేతల దుర్మార్గం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందన్నారు. దయచేసి ధాన్యం అమ్ముకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారానికి దారి చూపారు.

– ఏపీ ట్రాన్స్ కో నెల్లూరు సర్కిల్, 220 కేవీ ఆత్మకూరు, 220కేవీ రాచర్లపాడు, 132కేవీ వింజమూరు సబ్ స్టేషన్‌ల యందు తొలగించిన కార్మికులను తిరిగిని విధుల్లోకి తీసుకోవాలని బాధితులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి గొట్టిపాటి రవి హామీ ఇచ్చారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు

- టాస్క్‌ఫోర్స్ కమిటీ సమన్వయంతో పనిచేయాలి
- నెలాఖరు వరకు స్పెషల్ డ్రైవ్
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఆమె అధ్యక్షతన జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు ఈ నెల 1 నుండి 31 వరకు జిల్లాలో నిర్వహించే ప్రత్యేక డ్రైవ్‌పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రకాశం జిల్లాను బాలకార్మికుల రహితంగా చేయాలన్నారు. జిల్లాలో ఈ నెల 1 నుండి 31 వరకు బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా బాలలు పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి పాఠశాలలో చేర్పించాలని అధికారులను ఆదేశించారు. డ్రైవ్ నిర్వహించి బాల కార్మికులను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెళుతున్నారా.. లేదా.. అని అధికారులు పరిశీలించాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలో ఉండాలని పనిలో కాదన్నారు. బాల కార్మికుల నిర్మూలనపై జిల్లాలో ఆగష్టు 1వ తేదీ నుండి నెల రోజుల పాటు చేపట్టనున్న ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ గాయత్రి దేవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.మాధురి, జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్, పిల్ల సంరక్షణ అధికారి దినేష్ కుమార్, సిడబ్ల్యుసి ఛైర్మన్ రామాంజనేయులు, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్.సునీల్‌కుమార్, పోలీసు శాఖ అధికారులు, కార్మిక శాఖ సహాయ కమిషనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు సమ ప్రాధాన్యం

మున్సిపాలిటీలలో తాగునీరు, పారిశుధ్యంతో పాటు అభివద్ధి కార్యక్రమాలకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా దృష్టి పెట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ప్రకాశం భవనంలో శుక్రవారం ఆమె ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగరపంచాయతీల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానికంగా ఉన్న నీటి వనరులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యము, డ్రైనేజీ నిర్వహణ, సి.సి.రోడ్ల నిర్మాణాలు, విద్యుద్దీకరణ, నగర సుందరీకరణ, ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులు, భవిష్యత్తు ప్రణాళికలు, అందుబాటులో ఉన్న నిధులు, వంటి అంశాలపై మున్సిపాలిటీల వారీగా ఆమె ఆరాతీశారు. సమావేశంలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ వి.విశ్వేశ్వరరావు, ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ జస్వంతరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ. ఎస్‌కె మహమ్మద్ జానీ, ఇతర మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు.

జిల్లాలో 40 మంది తహశీల్దార్లు బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో 40 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన తహశీల్దార్లు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఒంగోలు మండల తహశీల్దార్ ఎఫ్ఎసిగా, ఒంగోలు రూరల్ మండల తహశీల్దార్‌గా ఎస్.వాసు నియమితులయ్యారు.

తహశీల్దార్ పేరు	పోస్టింగ్ స్థానం
కె.ప్రవీణ్ కుమార్	నాగులుప్పలపాడు
ఎం.సుజన్ కుమార్	మద్దిపాడు
ఆర్.బ్రహ్మయ్య	చీమకుర్తి
వి.ఆదిలక్ష్మి	సంతనూతలపాడు
ఎం.హరిబాబు	యర్రగొండపాలెం
ఎమ్‌డి నయీమ్ అహ్మద్	పుల్లలచెరువు
జి.శ్రీనివాస్	త్రిపురాంతకం
పి.బాలాజీ విశ్వనాధ్	దోర్నాల
పి.శైలేంద్ర కుమార్	పెద్దారవీడు
బి.రమాదేవి	దొనకొండ
జి.రజనీ కుమారి	కురిచేడు
జి.లక్ష్మినారాయణ	ముండ్లమూరు
ఎం.శ్రావణ్ కుమార్	దర్శి
పి.సింగారావు	తాళ్లూరు
ఎస్. వాసు	ఒంగోలు
పి.మధుసూదనరావు	కొత్తపట్నం
ఎం.జ్వాలా నరసింహం	మద్రిపూడి
డి,సీతారామయ్య	టంగుటూరు
వి.పుల్లారావు	పొన్నలూరు
కె.చిరంజీవి	మార్కాపురం
బి.జయవర్ధన్	తర్లుపాడు
ఏ.సురేష్	కొనకనమిట్ల
ఎంవి కృష్ణారెడ్డి	పొదిలి
ఎం.ఆంజనేయ రెడ్డి	గిద్దలూరు
బి.దిలీప్ కుమార్	హెచ్ఎంపాడు
ఎం.సువర్ణ	వెలిగండ్ల
సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి	కనిగిరి
సిహెచ్ ఉష	పిసిపల్లి
డి.మంజునాధ రెడ్డి	సిఎస్‌పురం
బివి రమణారావు	పామూరు
ఎస్.ఉషారాణి	డిఏఒ, కనిగిరి
కె.రవీంద్రా రెడ్డి	డిఏఒ, మార్కాపురం
సిహెచ్ శ్రీనివాసరావు	కలెక్టరేట్, ఒంగోలు
ఎస్ఎల్ నారాయణ రెడ్డి	కలెక్టరేట్, ఒంగోలు
టి.రవి	కలెక్టరేట్, ఒంగోలు
ఎం.జయలక్ష్మి	కలెక్టరేట్, ఒంగోలు
ఎస్.సంజీవరావు	కలెక్టరేట్, ఒంగోలు
కెఎస్ఆర్ కృష్ణారావు	ఆర్డీవో ఆఫీస్, ఒంగోలు
కె.దాసు	సబ్ కలెక్టర్ ఆఫీస్, మార్కాపురం